ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
కాకినాడ
జిల్లా వార్తలు
బుధవారం 28 ఫిబ్రవరి 2024 | 5




బీటలు వారిన వరిచేను





వలంటీర్లపై 'వల'

- అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తోన్న వేళ అధికార పార్టీలో ఓటమి భయం
- పార్టీ కార్యకర్తలను పక్కనపెట్టి వలంటీర్ల ద్వారా ఓట్ల రాజకీయం
- తమ పరిధిలో అన్ని కుటుంబాల ఓట్లు తమకే పడేలా చేయాలంటూ ప్రలోభాలు
- సమావేశాలు ఏర్పాటుచేసి వలంటీర్లకు నగదు, సెల్‌ఫోన్ గిఫ్ట్‌లు అందజేత
- నియోజకవర్గంలో 1,700 మంది వలంటీర్లకు కొత్త ఫోన్‌లు ఇచ్చిన మంత్రి రాజా
- పలు నియోజకవర్గాల్లో వలంటీర్లతో ఎమ్మెల్యేలు రహస్య సమావేశాలు
- ఒక్కొక్కరికి వెయ్యి చొప్పున నగదు అందజేత.. ఓటర్ల బ్యాంకు ఖాతాలూ సేకరణ
- జిల్లావ్యాప్తంగా ఎంపీ అభ్యర్థి సునీల్ మనుషులు హల్‌చల్.. వలంటీర్లతో బేరాలు
- తమ పరిధిలో కుటుంబాలను బెదిరించైనా ఓట్లు వేయించాలంటూ ఒత్తిళ్లు

అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తోన్న వేళ జిల్లాలో అధికార వైసీపీలో అప్పుడే ఓటమి భయం పట్టుకుంది. ప్రభుత్వంపై పేరుకుపోయిన ప్రజావ్యతిరేకత తమను ఓటమిపాలు చేయడం ఖాయమనే బెంగ వేధిస్తోంది. దీంతో ఎక్కడికక్కడ అప్పుడే ప్రలోభాల వల విసురుతున్నారు. వలంటీర్లను లక్ష్యంగా చేసుకుని డబ్బులు, గిఫ్ట్‌లతో దారికి తెచ్చుకుంటున్నారు. రహస్య సమావేశాలు నిర్వహిస్తూ అడిగిందల్లా చేస్తామని, ఓట్లేయించండి అంటూ ఒత్తిడి తెస్తున్నారు. వారిని మచ్చిక చేసుకుంటూ ఒక్కో వలంటీరు పరిధిలోని యాభై కుటుంబాల వివరాలు, బ్యాంకు ఖాతాలు కూడా సేకరిస్తున్నారు. తద్వారా ఎన్నికలు దగ్గరపడగానే ఓటర్ల ఖాతాల్లోకి నగదు పంపేందుకు ముందస్తు సన్నాహాలు చేస్తున్నారు. ప్రధానంగా మంత్రి రాజా తన నియోజకవర్గ పరిధిలో వలంటీర్లందరికీ సెల్‌ఫోన్ గిఫ్ట్‌లుగా పంచారు. ఓట్లేయిస్తే ఏది కావాలంటే అది చేస్తానంటూ వరాలు గుప్పించారు. కాకినాడ వైసీపీ ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్ మనుషులు నియోజకవర్గాల్లో వలంటీర్లతో రహస్య సమావేశాలు ఏర్పాటుచేసి వెయ్యి చొప్పున నగదు పంచుతున్నారని ప్రచారం జరుగుతోంది. మరికొందరు ఎమ్మెల్యేలు ఆత్మీయ సమావేశాల పేరుతో ఇప్పటికే విందు, గిఫ్ట్‌లు పంచారు. ఇలా ఎక్కడికక్కడ పార్టీ కార్యకర్తలనూ పక్కనపెట్టి వలంటీర్ల ద్వారా ఓట్లు రాబట్టేందుకు అప్పుడే అధికార పార్టీ నేతలు అడ్డదార్లు తొక్కడం మొదలుపెట్టారు.

(కాకినాడ-ఆంధ్రజ్యోతి)

ఎన్నికలకు ముహూర్తం దగ్గరపడ్డంతో జిల్లాలో అధికార పార్టీ నేతలు అప్పుడే బరి తెగించడం మొదలుపెట్టారు. ప్రభుత్వంపై తీవ్ర ప్రజా వ్యతిరేకత నెలకొనడంతో ప్రజలు ఓట్లేసే పరిస్థితి లేదని గమనించి ఓటమి భయంతో వణుకుతున్నారు. దీంతో ఇప్పటినుంచే వలంటీర్లపై ప్రలోభాల వల విసురుతున్నారు. డబ్బులు, గిఫ్ట్‌లు అందిస్తూ మచ్చిక చేసుకుంటున్నారు. కొన్నిరోజులుగా నియోజకవర్గాల్లో ఎక్కడికక్కడ పలువురు వైసీపీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జులు, ఎంపీ అభ్యర్థి సునీల్ ఇలా రహస్య సమావేశాలు నిర్వహిస్తున్నారు. వలంటీర్ల పరిధిలోని యాభై కుటుంబాల వివరాల గురించి వీరితో ఆరా తీస్తున్నారు. కులాల వారీగా ఎవరెవరు ఎంత మంది ఉన్నారు? వీరిలో ఎవరు ఏ పార్టీ? వారి బ్యాంకు ఖాతాల వివరాలు కూడా వలంటీర్ల ద్వారా సేకరిస్తున్నారు. తద్వారా ఎన్నికలు దగ్గర పడ్డప్పుడు నేరుగా ఓటర్లను కొనడానికి బ్యాంకు ఖాతాలు అట్టే పెట్టుకుంటున్నారని ప్రచారం జరుగుతోంది. మరోపక్క వలంటీర్లు వచ్చే నెల ఒకటిన పింఛన్ల పంపిణీ సమయంలో వైసీపీకి ఓటేయాలని ప్రచారం చేయాలంటూ ఒత్తిడి తెస్తున్నారు. కాదంటే పథకాలు నిలిపివేస్తామని బెదిరించాలని కూడా హుకుం జారీచేస్తున్నారు. ఒకరకంగా చెప్పాలంటే రాబోయే ఎన్నికల్లో ఏదోలా గట్టెక్కాలంటే వైసీపీ కార్యకర్తలకంటే వలంటీర్లే దిక్కు అని అధికార పార్టీ నేతలు భావిస్తున్నారు. అందులోభాగంగా తమను గెలిపించే బాధ్యత తీసుకుంటే ఆ తర్వాత ఏది కావాలంటే అది చేస్తామంటూ తెగ ప్రలోభాలు విసురుతున్నారు. ప్రధానంగా మంత్రి దాడిశెట్టి రాజా తన నియోజకవర్గం పరిధిలోని 1,700మంది వలంటీర్లతో బేరాలు మొదలుపెట్టారు. తనను గెలిపించే బాధ్యత తీసుకోవాలంటూ వారిపై ఒత్తిడి పెంచుతున్నారు. ఏ వలంటీర్ పరిధిలో తనకు ఓట్లు పడలేదో తెలుసుకుంటానంటూ పరోక్షంగా బెదిరింపులకు దిగుతున్నారు. పార్టీ బలహీనంగా ఉన్న గ్రామాల్లో వలంటీర్లు ఇంకా ఎక్కువ కష్టపడాలని, వైసీపీకి అండగా నిలబడకపోతే పథకాలు తీసేస్తామని బెదిరించైనా ఓట్లు వేయించాలని ఒత్తిడి తెస్తున్నారు. మంగళవారం తునిలో నియోజకవర్గంలో మొత్తం 1,700మంది వలంటీర్లకు విందు భోజనం ఏర్పాటు చేశారు. ఆ తర్వాత ప్రత్యేక గదిలోకి పిలిచి ఒక్కొక్కరికి గిఫ్ట్‌గా రూ.11,999 విలువైన శాంసంగ్ ఫోన్‌లు అందించారు. ఎవరూ ఫోటోలు తీయకుండా జాగ్రత్తపడ్డారు. తనను గెలిపిస్తే ఇంకా ఆర్థికంగా నగదు కూడా అందిస్తానని హామీ ఇచ్చినట్టు చెబుతున్నారు. కాకినాడ ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్ నియోజకవర్గాల వారీగా తన మనుషులతో వలంటీర్ల ద్వారా రహస్యంగా ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇటీవల పిఠాపురం నియోజకవర్గం యు.కొత్తపల్లిలో మండల స్థాయిలో వలంటీర్లను ఒక చోటకు చేర్చి ఒక్కొక్కరికి రూ.వెయ్యి నగదు చేతిలో పెట్టారు. అదే సమయంలో తమ పరిధిలోని కుటుంబాల బ్యాంకు ఖాతాలు తమ మనుషులకు అందించాలని ఆదేశించారు. పోలింగ్ దగ్గర పడగానే ఒక్కో వలంటీర్‌కు రూ.10 వేల ఇస్తామని హామీ ఇచ్చారు. అటు కాకినాడ రూరల్, జగ్గంపేట, ప్రత్తిపాడు, పెద్దాపురంలో నియోజకవర్గ ఇన్‌చార్జులు వలంటీర్లతో ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తున్నారు. విందు భోజనం తర్వాత జత బట్టలు, కుక్కర్లు, వాచీలు గిఫ్ట్‌లు ఇచ్చి దారికి తెచ్చుకుంటున్నారు. వైసీపీకే ఓటేసేలా ప్రతి కుటుంబంతో తరచూ మాట్లాడాలంటూ ఒత్తిడి తెస్తున్నారు. త్వరలో ఆర్థికంగా నగదు అందించడానికి మూడు నియోజకవర్గాల్లో వైసీపీ నేతలు ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే కొన్నిచోట్ల వైసీపీ నేతలు ఏర్పాటు చేస్తోన్న విందులు, గిఫ్ట్‌ల అందజేతకు కొందరు వలంటీర్లు దూరంగా ఉంటున్నారు. దీంతో వారిని గుర్తించి బలవంతంగా పిలిపించి మరీ ఓట్లు వేయించాల్సిందేనని, లేదంటే కొలువు ఉండదని వైసీపీ ఎమ్మెల్యేలు బెదిరిస్తుండడం విశేషం. వాస్తవానికి గౌరవ వేతనంతో నియమించిన వలంటీర్లను రాష్ట్ర ప్రభుత్వం పింఛన్ల పంపిణీ, ఇతర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల పర్యవేక్షణకు మాత్రమే ఉపయోగించాలి. కానీ వైసీపీకి ఓట్లేయించేందుకు అడ్డగోలుగా వీరిని వినియోగించడం నిబంధనలకు వ్యతిరేకం. కానీ ఇప్పటికే వీరి విషయం ఎన్నికల కమిషన్ దృష్టికీ వెళ్లిన సంగతి తెలిసిందే. అధికార పార్టీ నేతలు మాత్రం పార్టీ కార్యకర్తలకు మించి వీరి ద్వారా ఓట్లు రాబట్టేందుకు బరి తెగిస్తున్నారు. వైసీపీకి ఓటేయకపోతే పథకాలు ఆపేస్తామని వీరి ద్వారా బెదిరిస్తున్నారు. ఇదిలాఉంటే ఎన్నికల్లో తమ ద్వారా రాజకీయం చేయకుండా వలంటీర్లపై ఆధారపడ్డంతో జిల్లాలో వైసీపీ కేడర్ పార్టీపై కారాలు మిరియాలు నూరుతున్నారు. తమను కాదని వారికే ప్రాధాన్యం ఇవ్వడంపై రగిలిపోతున్నారు. ఇదే కొనసాగితే ఎన్నికల్లో ఎలా దెబ్బ కొట్టాలో తెలుసంటూ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



వలంటీర్లకు పంపిణీ చేసిన ఫోన్లు ఇవే


గ్రాంటులో ఇరిగేషన్ అధికారిని నిలదీస్తున్న రైతులు

ఎండుతున్న వరిచేలు

ఇరిగేషన్ అధికారిని నిలదీసిన రైతులు

తాళ్లరేవు, ఫిబ్రవరి 27: పి.మల్లవరం పంచాయతీ పరిధి గ్రాంటులో శివారు భూములకు సాగునీరు అందక కాలువల వరిచేలు ఎండిపోవడంతో రైతులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. మంగళవారం ఆ ప్రాంతంలోకి వచ్చిన ఇరిగేషన్ అధికారి సత్యనారాయణమూర్తిని రైతులు నిలదీశారు. సుమారు 300 ఎకరాల్లో వరిపొట్ట దశకు వచ్చి సాగునీరు రాక ఎండిపోయి చేలు బీటలు తీస్తున్నాయని రైతులు వాపోతున్నారు. రైతులు స్వచ్ఛందంగా 300 మంది కూలీలతో కాలువలను బాగు చేసుకుంటే సాగునీరు ఇబ్బంది లేకుండా అందిస్తామన్న ఇరిగేషన్ అధికారులు ఇప్పుడు చేతులు ఎత్తేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. రైతులు స్వచ్ఛందంగా కాలువలను తవ్వితే ఇరిగేషన్ అధికారులు ఫొటోలు తీసుకుని వారు చేయిస్తున్నట్టు బిల్లులు చేసుకుంటున్నారని రైతులు ఆరోపించారు. రెండో పంటసాగు చేయండని రైతులతో సమావేశాలు పెట్టి ముందుకు దించిన అధికారులు సాగునీరు అందించేందుకు ముఖాలు చాటేస్తున్నారని రైతులు మండిపడ్డారు. వేలాది రూపాయల పెట్టుబడులు పెట్టామని, పొట్టదశలో ఉన్న చేలు నీరులేక ఎండిపోతే రైతులకు ఆత్మహత్యలు తప్ప మరో దారిలేదని రైతులు ఆవేదన చెందారు. ఉన్నతాధికారులు స్పందించి సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు గుత్తుల మహేష్, దొమ్మేటి శివ, దంతులూరి జగదీష్, సత్యనారాయణ, కోరుకొండ కొండ, దడాల శ్రీను, దంతులూరి బాబ్జి పాల్గొన్నారు.


ఎండుతున్న వరిదుబ్బులతో నిరసన తెలుపుతున్న రైతులు



నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

నల్ల బ్యాడ్జీలు ధరించి ఉద్యోగుల నిరసన

కాకినాడ సిటీ, ఫిబ్రవరి 27: ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారం కోసం ఏపీ జేఏసీ పిలుపు మేరకు స్థానిక ఎన్‌జీవో హోం వద్ద మంగళవారం సాయంత్రం నల్లబ్యాడ్జీలు ధరించి ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లందరూ నిరసన తెలిపారు. ఈనెల 14వ తేదీ నుంచి 27వ తేదీ వరకు ఉద్యమ కార్యాచరణలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. తాము చేపట్టిన ఆందోళన కార్యక్రమాల నేపథ్యంలో ఈనెల 24న ప్రభుత్వం జాయింట్ స్టాఫ్ కౌన్సెలింగ్ మీటింగ్ పెట్టి ఎరియర్స్, 12వ పీఆర్సీలపై చర్చించి పరిష్కార అంశాలను మినిట్స్ బుక్‌లో రాయించారని, దీంతో ఈనెల 25న తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని తాత్కాలికంగా నిలుపుదల చేశామని నాయకులు తెలిపారు. అయినప్పటికీ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లపై ప్రభుత్వం పోలీసు కేసులు పెట్టించడం సరికాదని నిరసన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎన్‌జీవో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి పేపకాయల వెంకటకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసు, పాలపర్తి మూర్తిబాబు, కాకినాడ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు సత్తిరాజు, రామకృష్ణ, మహిళా విభాగం జిల్లా చైర్‌పర్సన్ బి.సుజాత, జిల్లా కన్వీనర్ ఎ.దేవి, స్టేట్ కౌన్సిలర్ షేక్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.


డీఎంహెచ్‌వోకు వినతిపత్రం అందజేస్తున్న నర్సెస్ స్ట్రగుల్ కమిటీ సభ్యులు

డిమాండ్లు పరిష్కరించాలని డీఎంహెచ్‌వోకు వినతి

నర్సెస్ స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేత

జీజీహెచ్ (కాకినాడ), ఫిబ్రవరి27: తమ న్యాయమైన డిమాండల పరిష్కారం కోరుతూ రాష్ట్రంలో అన్ని నర్సింగ్ అసోషియేషన్ల సంయుక్త సంఘం నర్సెస్ స్ట్రగుల్ కమిటీకి చెందిన 40 మంది బృందం డీఎంహెచ్‌వో డాక్టర్ నరసింహనాయక్‌ను మంగళవారం కలిసి వినతిపత్రం అందజేసింది. 2014కంటే ముందు ఉన్నవారిలో ఎన్ఆర్‌హెచ్ఎం పరిధిలో పనిచేసిన నర్సింగ్ సిబ్బందికి రెగ్యులర్ ఉద్యోగులుగా అవకాశం కల్పించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రతినెల సకాలంలో వేతనాలు అందేవిధంగా స్ట్రగుల్ కమిటీ తరుపున ప్రభుత్వానికి నివేదించాలని కోరారు. ముఖ్యంగా పీహెచ్‌సీల్లో స్టాఫ్ నర్సుల భద్రతపై చర్యలు తీసుకోవాలని, సెక్యూరిటీ లేమి వల్ల నైట్ డ్యూటీ స్టాఫ్ నర్సులకు భద్రత కరువైందన్నారు. పీహెచ్‌సీ స్థాయిలో ముగ్గురు స్టాఫ్ నర్సులు మాత్రమే పనిచేస్తున్నారని, మరో నర్సును నియమిస్తే వైద్యసేవలకు ఆటంకం కలగదని వినతిలో విన్నవించారు. దీనిపై స్పందించిన డీఎంహెచ్‌వో తన పరిధిలో సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు చేపడతానని చెప్పారు.



పుస్తకాలు లేకుండానే పరీక్షలకు..

- మార్చి 1 నుంచి ఇంటర్ ఎగ్జామ్స్
- ఇంటర్మీడియట్ విద్యార్థులకు బోధన పూర్తయిందనిపించారంతే
- అప్‌గ్రేడ్ అయిన ప్లస్ పాఠశాలల్లో జిరాక్స్ ప్రతులతోనే బోధన
- పరీక్షలు ఎలా రాయాలంటూ ప్రభుత్వ కళాశాలల విద్యార్థుల ఆవేదన

విద్యారంగానికి అధిక ప్రాధాన్యమిస్తున్నట్టు సీఎం జగన్ మొదలుకుని మంత్రులు, వైసీపీ ప్రజాప్రతినిధులు అవకాశం దొరికినప్పుడల్లా డప్పులు కొడుతూ ఉంటారు. నేను మీ మేనమామను అంటూ జగన్ మాటలతో మురిపించేస్తారు. వాస్తవంలోకి వస్తే పాఠ్య పుస్తకాలు ఇవ్వకుండా ఎగ్గొటేస్తారు. ఇంటర్ పుస్తకాలు లేకుండా ప్రభుత్వ కళాశాలల్లో బోధన పూర్తయిందనిపించారు. కొత్తగా అప్‌గ్రేడ్ అయిన ప్లస్ పాఠశాలల్లో పరిస్థితి మరీ దారుణం. జిరాక్స్ ప్రతులతోనే బోధన సాగించారు. ఇన్ని ఇబ్బందుల నడుమ మార్చి 1 నుంచి ప్రారంభం కానున్న ఇంటర్ పరీక్షలు ఎలా రాస్తామోనని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.

పిఠాపురం, ఫిబ్రవరి 27: కాకినాడ జిల్లాలో 14 ప్రభుత్వ జూనియర్ కళాశాలలతోపాటు 85 ప్రైవేటు కళాశాలలు, కేజీవీబీ తదితర కళాశాలలు ఆరు ఉన్నాయి. వీటికి అదనంగా ఏడాదిన్నర కిందట అప్‌గ్రేడ్ చేసిన ఉన్నత పాఠశాలల్లోని జూనియర్ కళాశాలలు (ప్లస్ పాఠశాలలు) ఉన్నాయి. వీటిలో చదువుతున్న ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం విద్యార్థులకు ప్రభుత్వమే పాఠ్య పుస్తకాలను ఉచితంగా అందజేయాల్సి ఉంది. గతం నుంచి అమలవుతున్న విధానం వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద, బలహీన, బడుగువర్గాల విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ ప్రయోజనకరంగా ఉండేది. వారిపై ఆర్థిక భారం ఉండేది కాదు.

గాడితప్పింది...

రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ కళాశాలల్లో ఇంటర్ బోధన గాడితప్పింది. ఇంటర్ కళాశాలల్లో సమస్యలు, అక్కడ విద్యార్థుల బాగోగులు గురించి పట్టించుకోవడం మానివేసింది. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో క్రమం తప్పకుండా ప్రభుత్వ కళాశాలలు తెరిచే నాటికి ఉచిత పాఠ్య పుస్తకాలను అందుబాటులో ఉంచేవారు. దీంతో విద్యాబోధనకు ఇబ్బందులు ఉండేవి కావు. గత రెండేళ్లుగా ఇంటర్ విద్యాబోధన అంతా రివర్స్ అయింది. జిల్లాలోని ఇంటర్మీడియట్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన పుస్తకాల గురించి ఆయా కళాశాలలు నుంచి ఇంటర్మీడియట్ బోర్డుకు ప్రతిపాదనలు పంపారు. అయితే అక్కడ నుంచి ఎటువంటి పాఠ్య పుస్తకాలు రాలేదు.

రెండేళ్లుగా ఇంతే..

ఇంటర్ విద్యార్థులకు అవసరమైన పాఠ్య పుస్తకాల గురించి ప్రతిపాదనలు వెళ్లినా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో రెండేళ్లుగా ఇంటర్మీడియట్ విద్యార్థులు, అధ్యాపకులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలోకి వచ్చిన విద్యార్థుల నుంచి ఫస్టియర్ బుక్స్, ఇంటర్ పూర్తిచేసిన వారి నుంచి రెండవ ఏడాది పుస్తకాలను సేకరించి గత విద్యా సంవత్సరంలో మమ అనిపించారు. ఈ విద్యా సంవత్సరంలో ఆ పరిస్థితి కూడా లేదు. పాఠ్య పుస్తకాలు రాలేదని చెప్పడంతో విద్యార్థులు వాటిని కొనలేక, ఇద్దరు, ముగ్గురు కలిసి పాఠ్య పుస్తకాలను జిరాక్స్ తీసుకుని వాటితో తమ చదువు పూర్తిచేశారు. ప్రభుత్వ కళాశాలల్లో పరిస్థితి ఇలా ఉండగా, ఏడాదిన్నర కిందట జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ అయిన ప్లస్ హైస్కూలు విద్యార్థుల పరిస్థితి మరీ దారుణం. ఇక్కడ అధ్యాపకులకు కూడా పాఠ్యపుస్తకాలు లేకపోవడంతో బయట కొనుగోలు చేసి బోధన సాగించారు. విద్యార్థులను జిరాక్స్ తీసుకోవాలని చెప్పి చేతులు దులిపేసుకున్నారు.


పిఠాపురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు

1 నుంచి ఇంటర్ పరీక్షలు

ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి 1వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. పాఠ్య పుస్తకాలు లేకుండా చదువు పూర్తి చేసుకున్న విద్యార్థులు పరీక్షలు ఎలా రాస్తారన్నది ప్రశ్నార్థకమే. ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల్లో అధిక శాతం పేద, బలహీన, బడుగువర్గాల వారే ఉంటారు. వీరు పాఠ్య పుస్తకాలు కొనలేక ఉన్న జిరాక్స్ ప్రతులు లేక చిరిగిపోయిన పాత పాఠ్య పుస్తకాలతోనే చదువు కొనసాగించారు. ప్రభుత్వం పాఠ్య పుస్తకాలు సరఫరా చేయకుండా పరీక్షలు నిర్వహించడం ఎన్నడూ చూడలేదని పలువురు విద్యారంగ ప్రముఖులు వ్యాఖ్యానిస్తున్నారు. విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పుకుంటూ పుస్తకాలు సరఫరా చేయలేని దుస్థితి ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు ఇంటర్మీడియట్ బోర్డులో ఉన్న నిధులను ప్రభుత్వం ఇతర అవసరాలకు మళ్లించడం, పాఠ్యపుస్తకాల ముద్రణకు అవసరమైన నిధులను విడుదల చేయకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడినట్టు చెబుతున్నారు. పాఠ్య పుస్తకాల గురించి తమను అడగవద్దని ఇంటర్‌బోర్డు అధికారులు నుంచి సమాచారం రావడంతో పలు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అధ్యాపకులు దాతల సహకారంతో అక్కడక్కడా పాఠ్య పుస్తకాలు సమకూర్చినా అవి అరకొరగానే ఉన్నాయి. పాఠ్య పుస్తకాలు లేకుండా పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలు ఎలా సాధిస్తారో ప్రభుత్వమే చెప్పాలి మరి.

ఏపీ టెట్ పరీక్షకు మొదటి రోజు 701 మంది అభ్యర్థుల హాజరు


ప్రగతిలోని టెట్ పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఈవో రమేష్

కాకినాడ రూరల్, ఫిబ్రవరి 27: ఏపీ పాఠశాల విద్య కమిషనర్ ఆదేశాల మేరకు మంగళవారం నిర్వహించిన ఏపీ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(టెట్) పరీక్షను కాకినాడ జిల్లాలోని మూడు పరీక్ష కేంద్రాల్లో నిర్వహించినట్టు డీఈవో పి.రమేష్ తెలిపారు. ఉదయం 9.30 గంటల నుంచి 12 గంటల వరకూ ఆన్‌లైన్‌లో నిర్వహించిన పరీక్షకు 410 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 371 మంది హాజరయ్యారన్నారు. అదేవిధంగా మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5 వరకూ నిర్వహించిన పరీక్షకు 413 మంది హాజరుకావాల్సి ఉండగా 330 మంది మొత్తం రెండు సెషన్‌లకు 823 మంది విద్యార్థులకుగానూ 701 మంది పరీక్షలకు హాజరైనట్టు డీఈవో తెలిపారు. కాగా ప్రగతి, ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలల్లో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రాలను డీఈవో విద్యాశాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ పరీక్షలు మార్చి 6వ తేదీ వరకూ కొనసాగుతాయని తెలిపారు.


ఏలూరు సభలో గోదావరి క్లస్టర్ పరిధి బూత్ కమిటీ సభ్యులు

అన్నవరం సత్యదేవుడికి రూ.25 లక్షల విలువైన బంగారు ఆభరణాల బహూకరణ
- 7లో

పొరపాటున అన్నా.. రాజకీయం చెయ్యొద్దు..
కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి - 7లో

కేంద్రంలో ఈసారీ మాదే అధికారం
రాష్ట్రంలో ఒక విజన్ లేని ప్రభుత్వం ఉంది..
బీజేపీ శ్రేణులకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ దిశా నిర్దేశం
- 7లో

ఎస్బీఐలో చోరీకి విఫలయత్నం





లాకర్లు పగలకొట్టేందుకు చేసిన ప్రయత్నం

బ్యాంకులో సీసీ ఎల్ఈడీ టీవీ పగలగొట్టిన దొంగలు

క్లూస్‌టీం, డాగ్ స్క్వాడ్‌లతో పరిశీలన

ఎటపాక, ఫిబ్రవరి 27: ఎటపాక మండలం, తోటపల్లి ఎస్బీఐ (స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా)లో సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత దొంగలు చోరీకి విఫలయత్నం చేశారు. బ్యాంకు మెయిన్ గేట్ తాళాలు పగలగొట్టి చోరీకి యత్నించారు. లోపలికి ప్రవేశించిన దొంగలు నగదు కోసం గాలించి, కంప్యూటర్స్, మోనటర్స్, సీపీయూలను ధ్వంసం చేశారు. బ్యాంకు గదిలో ఉన్న సీసీ ఫుటేజ్ రికార్డు అయ్యే ఎల్ఈడీ టీవీని సైతం పగలగొట్టారు. ఈ క్రమంలోనే దొంగలు లోపలి గదిలోని నగదు, బంగారు ఉంచే రెండు స్ట్రాంగ్ రూమ్‌లను పగలగొట్టేందుకు యత్నించి, విఫలమయ్యారు. ఉదయాన్నే బ్రాంచ్ మేనేజర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సీఐ రామారావు, ఎస్ఐ పార్థసారథి బ్యాంకు వద్దకు వచ్చారు. చోరీ జరిగిన తీరును పరిశీలించారు. బ్యాంకులో నగదు, బంగారం అంతా సవ్యంగా ఉండడంతో ఊపిరిపీల్చుకున్నారు. ఆ తర్వాత పోలీసులు బ్యాంకు చుట్టుపక్కల వారిని ప్రశ్నించారు. అయితే సీసీ ఫుటేజీల్లో సుమారు ఆరుగురు దొంగలు ముఖాలు కనబడకుండా రుమాళ్లు కట్టుకుని ఉన్నట్లు గుర్తించారు. వారి వద్ద గొడ్డళ్లు, కర్రలు ఉన్నాయి. పాడేరు నుంచి నలుగురు సభ్యులు క్లూస్ టీం వచ్చి వేలి ముద్రలను సేకరించారు. అలానే కాకినాడ నుంచి డాగ్ స్క్వాడ్ కూడా వచ్చి, దొంగతనం జరిగిన తీరుపై ఆధారాలు సేకరించారు. అయితే ఇదే బ్యాంకులో పదేళ్ల క్రితం దొంగలు చోరీకి యత్నించి విఫలమయ్యారు. పోలీసులు వివిధ కోణాల్లో విచారిస్తున్నారు. కాగా మేనేజర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



బ్యాంకు సిబ్బందిని విచారిస్తున్న పోలీసులు



గంజాయితో పట్టుబడిన నిందితులతో పోలీసులు

గంజాయితో ఐదుగురి అరెస్టు

మోతుగూడెం, ఫిబ్రవరి 27:రెండు వేర్వేరు ప్రాంతాల్లో నిర్వహించిన తనిఖీల్లో పోలీసులు గంజాయితో ఐదుగురిని అరెస్టు చేశారు. డొంకరాయి పోలీస్‌స్టేషన్ ఎదురుగా ఉన్న చెక్‌పోస్టు వద్ద సోదాలు చేస్తుండగా పర్నాటి రవి, మట్టాడి ప్రమోద్‌రెడ్డి అనే ఇద్దరు బైక్‌పై ఒడిసాలోని చిత్రకొండ ఏరియా నుంచి ఆరు కిలోల గంజాయిని తీసుకువస్తుండగా పోలీసులకు దొరికిపోయారు. తర్వాత మరో ప్రాంతంలో సోదాలు చేస్తుండగా, విజయవాడ, గుంటూరు ఏరియాకు చెందిన మేకా అమర్‌రెడ్డి, గిరికిన లక్ష్మణ్, షేక్ మహబూబ్ మైనర్‌తో కలిసి పశువుల్లంకలో నాలుగు కిలోల గంజాయిని తీసుకుని వస్తుండగా డొంకరాయి వద్ద పోలీసులు పట్టుకున్నారు. రెండు కేసుల్లో ఐదుగురిని అరెస్టు చేసినట్లు చింతూరు సీఐ గజేంద్రకుమార్ తెలిపారు..

చమురు, గ్యాస్ నిక్షేపాలపై రౌండ్ టేబుల్ సమావేశం

కాకినాడ సిటీ, ఫిబ్రవరి 27: కాకినాడకు 30 కిలోమీటర్ల దూరాన సముద్ర గర్భం నుంచి ఈ ఏడాది జనవరి 7 నుంచి చమురు ఉత్పత్తి ప్రారంభమైందని, మన తీర ప్రాంతంలో చమురు ఉత్పత్తి కాకినాడ ప్రజలకు జీవనోపాధి అయినందున ఈ నెల 28వ తేదీ ఉదయం 10.30 గంటలకు కాకినాడ గాంధీభవన్‌లో చమురు, గ్యాస్ నిక్షేపాలపై రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసినట్లు సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, కాకినాడ జిల్లా అభివృద్ధి పోరాట కమిటీ ఛైర్మన్ తాటిపాక మధు వెల్లడించారు. ఈ సమావేశానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు డేగా ప్రభాకర్ హాజరు కానున్నారన్నారు. అదే విధంగా అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, వివిధ రంగాల ప్రముఖులు, మేధావులు పాల్గొననున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి బోడకొండ తెలిపారు.

ఎలక్ట్రికల్ బైక్ దగ్ధం



రౌతులపూడి, ఫిబ్రవరి 27: రౌతులపూడి గ్రామంలో మోహనరావు అనే వ్యక్తికి చెందిన ఎలక్ట్రికల్ బైక్ సోమవారం రాత్రి దగ్ధమైంది. పార్కు చేసిన కొద్దిసేపటికే బైక్ నుంచి మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైంది. సంవత్సరం నుంచి ఎలక్ట్రికల్ బైక్‌ను వినియోగిస్తున్నట్లు మోహనరావు చెప్పారు.

నేటి నుంచి ఉత్తర క్యాబిన్ రైల్వే గేటు మూసివేత

సామర్లకోట, ఫిబ్రవరి 27: సామర్లకోట-పిఠాపురం ట్రాక్‌లో ఉత్తర క్యాబిన్ వద్ద రైల్వే గేట్ మరమ్మతుల నిమిత్తం ఈ నెల 28 బుధవారం ఉదయం 7 గంటల నుంచి మార్చి 6 సాయంత్రం 7 గంటల వరకూ మూసివేయనున్నట్లు సామర్లకోట రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజనీర్ పబ్లిక్ వే బీవీ శ్రీనివాసరావు మంగళవారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. గాంధీబొమ్మ మీదుగా కాకినాడ వెళ్లే వాహనదారులు, కాకినాడ నుంచి గాంధీబొమ్మ మీదుగా సామర్లకోటకు చేరుకునే వాహనదారులు ఫ్లైఓవర్ బ్రిడ్జి మీదుగా రాకపోకలు సాగించాలని రైల్వే అధికారి తెలిపారు. ప్రయాణికులు ఈ విషయాలను గమనించి రైల్వేశాఖకు సహకరించాలని కోరారు.

బైక్ ఢీకొని యువకుడి మృతి

ఆత్రేయపురం, ఫిబ్రవరి 27: కాటన్ బ్యారేజీ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం పేరవరానికి చెందిన రావిపాటి వెంకటేష్(29) సోమవారం రాత్రి బైక్‌పై రాజమహేంద్రవరం నుంచి ఇంటికి వస్తుండగా బొబ్బర్లంక బ్యారేజీపై ఎదురుగా వస్తున్న మరో బైక్ ఢీకొంది. వెంకటేష్ తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందాడు. వెంకటేష్ మామయ్య కృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

కేంద్రంలో ఈసారి

మాదే అధికారం

పార్టీ శ్రేణులు ప్రజలకు చేరువయ్యేలా పని చేయాలి

కేంద్ర పథకాలు అర్హులందరికీ అందేలా కృషి చేయాలి

బీజేపీ శ్రేణులకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ దిశానిర్దేశం



రాజ్‌నాథ్‌సింగ్‌కు వెంకన్న చిత్రపటాన్ని బహూకరిస్తున్న నాయకులు

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి): కేంద్రంలో ఈ సారీ మాదే అధికారమని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. ఏపీలోనూ తమ పార్టీ సత్తా చాటుతుందని చెప్పారు. గోదావరి క్లస్టర్ పరిధిలో బూత్ కమిటీ సభ్యులకు మంగళవారం ఏలూరులో రక్షణ మంత్రి దిశానిర్దేశం చేశారు. అయితే రాబోయే ఎన్నికల్లో తమ పార్టీ ఇతర పార్టీలతో పొత్తుకు సిద్ధపడుతుందా ? ఏదైనా కీలక ప్రకటన చేయబోతారా ? అని ఎదురుచూసిన కేడర్‌కు బీజేపీ అగ్రనేత, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నిరాశనే మిగిల్చారు. ప్రత్యేకించి అధికార వైసీపీని దుయ్యబడుతూనే, కేంద్రంలో అత్యధిక స్థానాలతో ఎన్‌డీఏ ప్రభుత్వం రాబోతోందని కార్యకర్తల్లో జోష్ పెంచారు. అధికార వైసీపీని ఎడాపెడా కడిగేశారు. పేదలకు గుక్కెడు నీళ్లిచ్చే పథకమైన జలజీవన్ కింద రాష్ట్ర ప్రభుత్వ వాటాగా చెల్లించడానికి దిక్కు లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో అవినీతిమయమే కాకుండా, ఒక విజన్ లేని ప్రభుత్వం ఉందని తూర్పారబట్టారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఒక వైపు, బీజేపీయేతర పక్షాల అపజయాలను ఏకరవు పెడుతూనే ఇంకోవైపు బీజేపీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పథకాలను సవివరంగా వివరించారు. "రామ మందిర నిర్మాణంపై కొందరు అనుమానం లేవనెత్తారు. కానీ అయోధ్యలో బాల రాముడిని ప్రతిష్ఠించాం. అనుకున్నది అనుకున్నట్లుగా క్రతువును పూర్తి చేశాం" అని రాజ్‌నాథ్ ప్రకటించినపుడు సభా ప్రాంగణం హర్షధ్వానాలతో మిన్నంటింది. వేదికపై ఉన్న బీజేపీ నేతలు జైశ్రీరామ్ అంటూ నినదించారు. కార్యకర్తల్లో కనిపించిన జోష్‌ను చూసి బీజేపీ ప్రభుత్వం ఏదైతే చెబుతుందో అదే చేస్తుందన్నారు. రాబోయేది ఏపీలో బీజేపీ ప్రభుత్వమేనని, ఏపీ నుంచి ఎంపీలు ఈసారి పార్లమెంట్‌లో ప్రాతినిధ్యం వహిస్తారని కొత్త సంకేతాలిచ్చారు. 'ప్రతి కార్యకర్తకు ఒక లక్ష్యం ఉండాలి. దీనికి సరిపడా శ్రమించాలి. ప్రజల నుంచే బీజేపీ నాయకులను తయారు చేస్తోంది. కొన్ని పార్టీలు మాత్రం కుటుంబం గురించే ఆలోచిస్తాయి. ప్రధాని మోదీ వల్ల నవభారత్ ఏర్పడింది" అని రక్షణ మంత్రి వ్యాఖ్యానించారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి కాకపోవడం ఇప్పటి వరకు ఉన్న ప్రభుత్వాల చేతకానితనం అన్నారు. ఏ పార్టీలో కార్యకర్తలుగా ఉన్నామో ప్రతి బీజేపీ కార్యకర్తా ఒకసారి అర్థం చేసుకోవాలని, మోదీ సూచనతో రష్యా, ఉక్రెయిన్ మధ్య సాగుతున్న యుద్ధాన్ని నాలుగున్నర గంటలు నిలిపివేశారని, 25 వేల మందికిపైగా దేశీయ విద్యార్థులను తరలించారని, ఇదంతా ప్రసంగాలతో అయిపోదని, ఒక కార్యాచరణ ఉంటేనే సాధ్యమని, అది మోదీ ప్రభుత్వానికే ఉందని అన్నారు. పేదలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు, సొంత ఇళ్లు వంటి పథకాలు అందుబాటులోకి తెచ్చింది బీజేపీ ప్రభుత్వమేనన్నారు. స్వయం వికసిత భారత్ రావాలనే అందరి ఆకాంక్ష అని, ఇది సాధ్యం కావాలంటే బీజేపీ రాష్ట్రంలోను, కేంద్రంలోను అధికారంలో ఉండాలన్నారు.

డబులింజన్ ప్రభుత్వం రావాలి: తపనచౌదరి

రాష్ట్రంలో డబులింజన్ ప్రభుత్వం రావాల్సిందేనని పోలవరం నిర్మాణం సాధ్యం కావాలన్నా, సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగాలన్నా ఇదొకటే ఏకైక మార్గమని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయచౌదరి అన్నారు. ఒకప్పుడు రక్షణ విభాగం ఏకే 47 ఆయుధాలను కొనుగోలు చేసేదని, బీజేపీ పాలనలో ఏకే-203 ఆయుధాలను ఉత్తరప్రదేశ్‌లో ప్రభుత్వం తయారు చేస్తోందని, ఇది ఘనత కాదా అని ప్రశ్నించారు. మోదీ ప్రభుత్వ హయాంలో సంక్షేమం, అభివృద్ధి అందరూ అందుకోవచ్చన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీకి అందరూ అండగా ఉండాలన్నారు. అంతకు ముందు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు వేంకటేశ్వరస్వామి విగ్రహాన్ని బహూకరించారు. సీనియర్ నేత పాకా సత్యనారాయణ మాట్లాడుతూ అందరూ అన్నింటికీ సిద్ధం అంటున్నారని బీజేపీ మాత్రం సేవకే సిద్ధమని ప్రకటించారు. సమావేశంలో రాష్ట్ర సంఘటన్ మంత్రి మధుకర్‌జీ, రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, జిల్లా అధ్యక్షుడు విక్రం కిశోర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోడూరి లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కృష్ణప్రసాద్, అంబికా కృష్ణ, మహిళా మోర్చా అధ్యక్షురాలు నిర్మలా కిశోర్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి భూపతిరాజు శ్రీనివాసవర్మ, సుభాష్ రాజు, ఈతకోట తాతాజీ, మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ పాల్గొన్నారు.



సభకు హాజరైన నాయకులు

'వాడపల్లి' అభివృద్ధిపై ధర్మకర్తల మండలి సమీక్ష



ధర్మకర్తల మండలి సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

ఆత్రేయపురం, ఫిబ్రవరి 27: కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో చైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు అధ్యక్షతన మంగళవారం ధర్మకర్తల మండలి సమావేశం నిర్వహించారు. ఆలయ అభివృద్ధి, భక్తులకు సౌకర్యాలపై ప్రణాళిక రూపకల్పన చేశారు. గోదావరి ఒడ్డున స్వామివారికి చెందిన 8.88 ఎకరాల్లో ఐదు అంతస్తుల్లో 500 పడకల కాటేజీని దేవదాయ శాఖ, దాతల సహకారంతో నిర్మాణం చేపట్టేలా తీర్మానించారు. 2024-25లో జరిగే అధ్యయనోత్సవాలు, కల్యాణోత్సవాల నిర్వహణపై సమీక్షించారు. స్వామివారి ఉత్సవాలను ప్రతిఏటా మాదిరిగానే ఘనంగా నిర్వహించాలని తీర్మానించారు. వచ్చేనెల 15,16 తేదీల్లో ఆలయ శిఖర ప్రతిష్ఠ కార్యక్రమంపైనా చర్చించారు. 2024-25 బడ్జెట్‌ను ఆమోదించారు. ఆలయం ఎదురుగా కోనేరు నిర్మాణానికి టెండర్లు పూర్తిచేసినట్టు చెప్పారు. క్షేత్ర పాలకుడు విశ్వేశ్వరస్వామి ఆలయాన్ని వెంకన్న ఆలయంలో విలీనం చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేశారు. వకుళమాత అన్నప్రసాద భవన నిర్మాణానికి టెండర్ల ప్రక్రియ పూర్తి కావడంతో పనులు వేగవంతం చేసేలా చర్యలు చేపట్టారు. స్వామివారికి చెందిన ఈనాం భూములను స్వాధీనం చేసుకునేందుకు తీర్మానించి కమిషనర్‌కు పంపించారు. భక్తుల సౌకర్యార్థం పలు అంశాలపై చర్చించారు. డిప్యూటీ కమిషనరు, ఈవో భూపతిరాజు కిశోర్‌కుమార్, ధర్మకర్తల మండలి సభ్యులు పి.సురేష్‌రాజు, మన్యం సూర్యకుమారిభాను, మెర్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సీతారామచంద్రమూర్తికి కుంభాభిషేకం



కోటనందూరు, ఫిబ్రవరి 27: కోటనందూరు మండలం పాతకొట్టాం గ్రామంలో ఉన్న శ్రీసీతారామచంద్రమూర్తి ఆలయ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా వేదపండితుల ఆధ్వ ర్యంలో కుంభాభిషేకం, సప్తనదీ జలాలు, పంచామృతాలతో అభిషేకం ఘనంగా నిర్వహించారు. హోమం, వార్షిక కల్యాణం ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా మహిళా భక్తులు కలశాలతో గ్రామంలో ఊరేగించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సంస్కృతిక కార్యక్రమాలతో పాటు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించామని ఆలయ వ్యవస్థాపకుడు యడ్ల చెల్లారావు తెలిపారు. అలాగే జగన్నాథపురం గ్రామంలో సుమారు కోటి రూపాయలతో నిర్మించిన శ్రీహనుమత్ సీతా లక్ష్మణ సమేత శ్రీరామచంద్రమూర్తి, గణపతి, సరస్వతీదేవి విగ్రహ స్థాపన మహోత్సవంలో భాగంగా రామాలయంలో గణపతి హోమం, పుణ్యాహవచనం, దీక్ష ధారణ, గోశాల పూజ తదితర పూజలు వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

నర్సరీని సందర్శించిన ఛత్తీస్‌గఢ్ బృందం

కడియం, ఫిబ్రవరి 27: కడియపులంక పుల్లా చంటియ్య-సత్యదేవా నర్సరీని ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జైవిక్ ఖేతి మిషన్ వ్యవసాయ శాఖ అసిస్టెంట్ టెక్నాలజీ మేనేజర్ సంజయ్ మలాకర్‌తో పాటు 75 మంది రైతులు సందర్శించారు. ఈ సందర్భంగా సంజయ్ మలాకర్ మాట్లాడుతూ దేశ, విదేశీ ఉద్యాన సంపద ఒకేచోట ఉన్న ప్రాంతం కడియం అన్నారు. మొక్కల జాతులు, శాస్త్రీయ నామాలు క్షుణ్ణంగా తెలుసుకోవచ్చన్నారు. ఉద్యానవన శిక్షకులకు, రైతులకు ఈ ప్రాంతం ఎంతో మేలు చేస్తుందన్నారు. మొక్కల వివరాలను తెలుసుకున్నారు.



ఛత్తీస్‌గఢ్ బృందంలోని సభ్యులు



స్వామీజీతో జ్యోతుల కుటుంబం

ఘనంగా మల్లికార్జున కల్యాణం

జగ్గంపేట, ఫిబ్రవరి 27: జగ్గంపేట మండలం ఇర్రిపాకలో కోటి పార్థివ లింగ మహా రుద్రాభిషేకంలో భాగంగా మంగళవారం విఘ్నేశ్వర పూజ, పరిషత్ పంచగవ్య ప్రాసన, రక్షాబంధము, గోపూజ, మహాన్యాస పారాయణ, రుద్రాభిషేకము, మండప పూజలు, బిల్వార్చన, కుంకుమార్చన, సుబ్రహ్మణ్య ఆవాహనం వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జ్యోతుల నెహ్రూ మణి, జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి, తోట సర్వారాయుడు సునీత దంపతులు భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి వారి కల్యాణంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హిందూ దేవాలయ ప్రతిష్ఠాపన పీఠం పీఠాధిపతి శ్రీ కమలానంద భారతి, శృంగేరి పీఠానికి చెందిన బంగారయ్య శర్మ హాజరై మహా రుద్రాభిషేకంలో పాల్గొన్నారు. భక్తులు తమ స్వహస్తాలతో కోటి పార్థివ లింగాలకు అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాములు మాట్లాడుతూ దైవ చింతన కలిగిన నాయకుడు కారణంగా సమాజాభివృద్ధి జరుగుతుందని చెప్పారు. వేలాదిగా భక్తులు తరలివచ్చి స్వామి అమ్మవార్లను దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి భక్తులు పాల్గొన్నారు.

పిఠాపురంలో భారీ చోరీ

రూ.15 లక్షలు విలువైన బంగారు ఆభరణాలు.. నగదు అపహరణ



ఇంటిని పరిశీలిస్తున్న పోలీసులు

పిఠాపురం, ఫిబ్రవరి 27: పిఠాపురంలో భారీ చోరీ జరిగింది. సుమారు రూ.15 లక్షలు విలువైన బంగారు ఆభరణాలు, నగదు అపహరణకు గురయ్యాయి. పట్టణంలోని రజకవీధిలో వాడపల్లి హేమలత నివాసం ఉంటున్నారు. కుమారుడి వివాహం నిమిత్తం కుటుంబ సభ్యులంతా కలిసి ఈనెల 21న రాజమహేంద్రవరం వెళ్లారు. అక్కడ పెళ్లి పనులు చూసుకుని మంగళవారం పిఠాపురం తిరిగి వచ్చారు. ఇంటికి వచ్చి చూసుకునేసరికి తాళాలు బద్దలు కొట్టి తలుపులు తొలగించి బీరువాల్లో ఉండాల్సిన 25 కాసుల బంగారు నగలు, రూ.3లక్షల నగదు అపహరించినట్లు గుర్తించారు. క్లూస్‌టీమ్, పోలీసు అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి ఆధారాలు సేకరించారు. చోరీ సంఘటనపై హేమలత పిఠాపురం పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు.



బంగారు ఆభరణాల బహూకరణ

అన్నవరం, ఫిబ్రవరి 27: రత్నగిరివాసుడైన సత్యదేవుడికి మంగళవారం విశాఖపట్నానికి చెందిన అజ్ఞాత భక్తుడు స్వామి,అమ్మవార్లు, శంకరుడికి రూ.17.5 లక్షలు విలువైన బంగారు ఆభరణాలు, నిత్యాన్నదాన పథకానికి రూ.5 లక్షలు, గోసంరక్షణ ట్రస్టుకు రెండు లక్షలు విరాళంగా అందించారు. వీటిని ఆయన ఆలయ ప్రధానార్చకులు కోట సుబ్రహ్మణ్యం, పీఆర్వో కృష్ణారావుకు అందించగా వారు దాతను అభినందించి ప్రత్యేక దర్శనం స్వామివారి ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ భాస్కర్, స్వామీజీ, ఏపీఆర్వో ఎం.గణపతిరావు పాల్గొన్నారు.

పొరపాటున అన్నా.. రాజకీయం చెయ్యొద్దు..

కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి



కార్పొరేషన్ (కాకినాడ), ఫిబ్రవరి 27 : మత్స్యకార జాతిపై తాను పొరపాటున అన్నానని.. తన వ్యాఖ్యలు రాజకీయం చెయ్యొద్దని... కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర రెడ్డి పేర్కొన్నారు. కాకినాడలో ఎమ్మెల్యే తన నివాసం వద్ద మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన వ్యాఖ్యల పట్ల చింతిస్తున్నానన్నారు. కాకినాడలో అన్నికులాలు, మతాల ప్రజలంతా తనకు సమానమేనన్నారు. మత్స్యకార వర్గం అభివృద్ధికి ఎంతో పాటుపడుతున్నానన్నారు. తన వ్యాఖ్యలను మనస్ఫూర్తిగా వెనక్కి తీసుకుంటున్నానని, అన్యథా భావించవద్దని అన్నారు. మత్స్యకారులను కించపరచాలన్న ఎటువంటి ఉద్దేశం తనకు లేదన్నారు. ఎన్నికల సమయంలో తన వ్యాఖ్యలపై కొంత మంది రాద్ధాంతం చేస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. ఈ వివాదానికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. కాకినాడలో వెంకటేశ్వరస్వామి గుడి కట్టించిన ఎమ్మెల్యే ద్వారంపూడి ప్రారంభోత్సవానికి ముందు మాట్లాడుతూ రూ.4 కోట్ల సొంత నిధులతో ఈ గుడి నిర్మించినట్లు వెల్లడించారు. ఈ గుడి శంకుస్థాపన సమయంలో రూ.2కోట్ల నిధులు టీటీడీ మంజూరు చేసిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ విషయాన్ని మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ప్రస్తావిస్తూ ఈ గుడి నిర్మాణానికి టీటీడీ మంజూరు చేసిన రూ.2కోట్ల నిధులు ఏమయ్యాయని ప్రశ్నించారు. దీనికి కౌంటర్‌గా ద్వారంపూడి మాట్లాడుతూ రూ.కోటి పెట్టి గుడి కట్టి రూ.10 కోట్లు దండుకునే జాతి కొండబాబు జాతి అని వ్యాఖ్యలు చేశారు. ఈనెల 17న ఎమ్మెల్యే చేసిన ఈ వ్యాఖ్యలపై అప్పటి నుంచి మత్స్యకార వర్గాలు ఆవేదన చెందుతున్నాయి.మత్స్యకారులను కించపరచిన ద్వారంపూడి క్షమాపణ చెప్పాలని పలుచోట్ల మత్స్యకార నాయకులు నిరసనలు తెలిపారు. ఈ వివాదం తలెత్తి పది రోజులవుతున్నా ద్వారంపూడి పట్టించుకోకపోవడంతో టీడీపీ జిల్లా ఎస్సీ సెల్ రంగంలోకి దిగి మత్స్యకారులకు రెండు రోజుల్లోగా క్షమాపణ చెప్పకపోతే ఈ నెల 27న ఎమ్మెల్యే ద్వారంపూడి ఇంటిని ముట్టడిస్తామని ప్రకటించింది. ఇదే సమయంలో ఫిషర్‌మెన్ జేఏసీ, ఆంధ్రప్రదేశ్ సంప్రదాయ మత్స్యకార సంఘాల ఆధ్వర్యంలో కాకినాడలో సోమవారం ఏర్పాటుచేసిన సమావేశంలో పుదుచ్చేరి మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు మాట్లాడుతూ ద్వారంపూడి వారంరోజుల్లో క్షమాపణ చెప్పకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని అల్టిమేటం జారీ చేశారు. ఈ పరిస్థితుల్లో వివాదం మరింత తీవ్రతరం కాకుండా ఉండేందుకు మంగళవారం మీడియా సమావేశం ఏర్పాటుచేసి తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకుంటున్నట్లు ద్వారంపూడి ప్రకటించారు.

కాకినాడ

• కాకినాడ సిటీ • రూరల్ • పిఠాపురం • పెద్దాపురం • తుని • ప్రత్తిపాడు • జగ్గంపేట

తుని నుంచి పుణ్యక్షేత్రాలకు ఆర్టీసీ బస్సు

తునిరూరల్, ఫిబ్రవరి 27: తుని ఆర్టీసీ డిపో నుంచి పుణ్యక్షేత్రాలకు ఆర్టీసీ బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ ఎస్.కిరణ్‌కుమార్ తెలిపారు. వచ్చేనెల 5న తుని నుంచి పూరీ, కోణార్క్, సాక్షి, గోపాలం, భువనేశ్వర్, జాజ్జిపూర్, గయ, కాశీయాత్రలకు బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు. వివరాలకు తుని ఆర్టీసీ డిపోలో కానీ 7382913216 నెంబర్‌ను కానీ సంప్రదించాలని ఒక ప్రకటనలో కోరారు.

టీడీపీ,జనసేన బహిరంగ సభకు
పెద్దఎత్తున తరలివెళ్లాలి

కాకినాడ సిటీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కొండబాబు


టీడీపీ సిటీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న కొండబాబు


తాడేపల్లిగూడెంలో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న పంతం నానాజీ

కాకినాడ సిటీ, ఫిబ్రవరి 27: ఈనెల 28న తాడేపల్లిగూడెంలో తెలుగుదేశం- జనసేన పార్టీలు నిర్వహించే తెలుగు జన విజయకేతనం బహిరంగ సభకు కాకినాడ నుంచి పెద్దయెత్తున పార్టీ శ్రేణులు తరలివెళ్లి విజయవంతం చేయాలని కాకినాడసిటీ మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు కోరారు. జిల్లా టీడీపీ కార్యాలయంలో మంగళవారం కాకినాడ సిటీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ వైసీపీ ఐదేళ్ల అరాచక పాలనను అంతమొందించి ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే ప్రజాపాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వం పెంచిన నిత్యావసర వస్తువుల ధరలు, ఇంటి పన్నులు, చెత్త పన్నులు, కరెంటు ఛార్జీలతో ప్రజలు ఆర్థికంగా కుదేలయ్యారన్నారు. సంక్షేమం పేరుతో జగన్‌రెడ్డి రూ 10 ఎరచూపి రూ.100 దోచుకుంటున్నాడన్నారు. తెలుగు జన విజయకేతనం బహిరంగ సభ విజయవంతం చేయడం ద్వారా వైసీపీకి ఓటమి సంకేతాలు పంపేందుకు కాకినాడ సిటీ నియోజకవర్గం నుంచి పెద్దయెత్తున టీడీపీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లాలన్నారు. కార్యక్రమ పరిశీలకుడు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోట్ని బాలాజీ మాట్లాడుతూ మాయమాటలతో అధికారంలోకి వచ్చిన వైసీపీ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. వైసీపీ దుర్మార్గపు పాలనను అంతమొందించేందుకు, తెలుగుదేశం-జనసేన ఉమ్మడి ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చేందుకు ప్రజలు సంసిద్ధంగా ఉన్నారన్నారు. ఈ సమావేశంలో నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, నాయకులు ఎంఏ తాజుద్దీన్, నృసింహదేవర విశ్వనాథం, దండుప్రోలు నాగబాబు, వొమ్మి బాలాజీ, తుమ్మల సునీత, పలివెల రవి అనంతకుమార్, సీకోటి అప్పలకొండ, బంగారు సత్యనారాయణ, చోడిపల్లి సతీష్, వాసంశెట్టి చిట్టప్ప, ఎరిపిల్లి రాము, పాలిక నాని, రెడ్నం సత్తిబాబు, అమలకంటి బలరామ్, జొన్నాడ వెంకటరమణ, పసగడుగుల శేషగిరిరావు, పినపోతు రాము, పోలిపల్లి జగన్, కోడూరి పెద్ద, పొంగా బుజ్జి, కోడూరి పెద్ద, కేశంగి ప్రసాద్, గుమ్మళ్ల చిన్న, మీసాల సునీత, కొపనాతి నాగకుమారి, దేవు జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు నిర్ణయం శిరోధార్యం..

● టీడీపీ సీనియర్ నాయకుడు నులుకుర్తి వెంకటేశ్వరరావు


సమావేశంలో మాట్లాడుతున్న నులుకుర్తి వెంకటేశ్వరరావు

పార్టీ అభ్యర్థుల ఎంపికలో అధినేత చంద్రబాబు నిర్ణయం తమకు శిరోధార్యమని, ప్రతి కార్యకర్త అధిష్ఠానం మాటకు కట్టుపడాల్సిందేనని టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ జడ్పీటీసీ సభ్యుడు నులుకుర్తి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. కాకినాడరూరల్ అభ్యర్థిగా జనసేన ఇన్‌చార్జి పంతం నానాజీని ప్రకటించిన నేపథ్యంలో కాకినాడరూరల్ పార్టీ అధ్యక్షుడు రామదేవు సీతయ్యదొర ఆధ్వర్యాన మంగళవారం జిల్లా టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నులుకుర్తి మాట్లాడుతూ రాష్ట్ర సంక్షేమంకోసం టీడీపీ-జనసేన ఉమ్మడి ప్రభుత్వ ఏర్పాటుకు వివిధరకాల సర్వేల ఆధారంగానే అభ్యర్థులను ఎంపిక చేశారన్నా రు. కాకినాడరూరల్ అభ్యర్థి నానాజీ గెలుపు కోసం పనిచేస్తామ న్నారు. చంద్రబాబును సీఎంగా చూడాలంటే కొన్ని త్యాగాలు తప్పవన్నారు. పొత్తుల కారణంగా అనేక చోట్ల సీనియర్లకు టిక్కెట్లు రాలేదని, తనతో పాటు మరో ఆరుగురు రూరల్ టిక్కెట్ వస్తుందని ఆశించడం జరిగిందన్నారు. పార్టీలో వ్యక్తులు ముఖ్యంకాదని, తనకు పార్టీ నిర్ణయమే శిరోధార్యమన్నారు. రాష్ట్రంలో అరాచక, అవినీతి పాలన అంతమై త్వరలోనే టీడీపీ-జనసేన నేతృత్వంలో సురక్ష పాలన రానుందని వెంకటేశ్వరరావు అన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీటీసీలు బొంతు నాగేశ్వరరావు, దంగేటి వెంకట రమణ, నాయకులు పాలిక సింహాచలం, దమ్ము నూకరాజు, కోరాడ రాము, మల్లాడి లోవరాజు, నరసింహమూర్తి, పామల మల్లేష్ పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం సభకు 300 వాహనాలు సిద్ధం : పంతం నానాజీ

సర్పవరం జంక్షన్, ఫిబ్రవరి 27: టీడీపీ-జనసేన అధినేతలు ఉమ్మడిగా బుధవారం తాడేపల్లిగూడెంలో నిర్వహించే భారీ బహిరంగ సభకు తరలివెళ్లేందుకు కాకినాడరూరల్ నియోజకవర్గం నుంచి 300 వాహనాలు సిద్ధం చేసినట్లు జనసేన-టీడీపీ ఉమ్మడి అభ్యర్థి పంతం నానాజీ తెలిపారు. బహిరంగ సభ విజయవంతం కోసం ఇరుపార్టీల కేడర్ బుధవారం ఉదయం 10 గంటలకు గొడారిగుంట వద్దకు రావాలని కోరారు. అక్కడ వాహనాలు అందుబాటులో ఉంచామన్నారు. కార్యకర్తలకు అవసరమైన ఆహారం, తాగునీరు తదితర సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే చంద్రబాబు,పవన్ కల్యాణ్‌ల బహిరంగ సభ విజయవంతం చేయాలని కోరారు.

టీడీపీ, జనసేన కూటమి విజయం తథ్యం

తాళ్లరేవు, ఫిబ్రవరి 27: టీడీపీ, జనసేన కూటమి అభ్యర్థుల విజయం తథ్యమని వైసీపీ నేతల గుండెల్లో రైల్లు పరుగెడుతున్నాయని టీడీపీ క్లస్టర్ ఇన్ చార్జి మోపూరి వెంకటేశ్వరరావు మంగళవారం అన్నారు. తాళ్లరేవు పార్టీ కార్యాలయంలో సమన్వయకమిటీ సభ్యులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, బూత్‌ఇన్‌చార్జిలు, గ్రామకమిటీ అధ్యక్ష, కార్యదర్శులు సమావేశమై చర్చించారు. నేడు తాడేపల్లిగూడెంలో మధ్యాహ్నం టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయు డు, జనసేనపార్టీ అధ్యక్షుడు కొనిదల పవన్‌కళ్యాణ్ ఆధ్వర్యంలో ఉమ్మడిగా నిర్వహిస్తున్న భారీ బహిరంగసభకు టీడీపీ, జనసేననేతలు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో టీడీపీ సమన్వయ కమిటీ సభ్యులు సాగి వెంకటసుబ్బరాజు, వేగేశ్న భాస్కరరాజు, ధూళిపూడి వెంకటరమణ, టేకుమూడి లక్ష్మణరావు, కట్టా త్రిమూర్తులు, పొన్నమండ రామలక్ష్మి, వాడ్రేవు వీరబాబు, జక్కల ప్రసాద్‌బాబు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లను వేధింపులకు గురిచేస్తున్నారు: మాజీ ఎమ్మెల్యే వర్మ


పిఠాపురం: టీడీపీలో చేరిన ఆటోయూనియన్‌ల ప్రతినిధులు, డ్రైవర్లుతో మాజీ ఎమ్మెల్యే వర్మ

పిఠాపురం, ఫిబ్రవరి 27: ఆటోడ్రైవర్లకు ఏటా రూ.10వేలు ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న వైసీపీ ప్రభుత్వం పన్నులు, ఫైన్‌లు రూపేణా అం తకు మూడు రెట్లు లాగేస్తున్నదని, వారిని అన్నిరకాలుగా వేధింపులకు గురిచేస్తున్నదని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ విమర్శించారు. పిఠాపురం పట్టణ శివార్లల్లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో పట్టణంలోని 13ఆటో యూనియన్ల ప్రతినిధులు, వారి మిత్రబృందాలు, ఆటోడ్రైవర్లు భారీగా తెలుగుదేశంపార్టీలో చేరారు. వీరందరికి వర్మ టీడీపీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వివిధ ఆటోయూనియన్ల అధ్యక్షులు గుల్లా విజయభాస్కర్, దవులూరి లచ్చబాబు, వేమగిరి రాంబాబు, గుమ్మిడి నాగభూషణం, దవులూరి గంగబాబు, యు.దొరబాబు, అయితే వీర్రాజు, దంగేటి శ్రీను, గింజాల దాసు, నామా శివయ్య, పెదపాటి లాజరు, బీశెట్టి నాని పాల్గొన్నారు.

రానున్నది టీడీపీ, జనసేన ప్రభుత్వం: యనమల

తునిరూరల్, ఫిబ్రవరి 27: రానున్నది టీడీపీ, జనసేన ప్రభుత్వమని రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ యనమల కృష్ణుడు స్పష్టం చేశారు. తుని పట్టణం 12వ వార్డు వైసీపీ కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామాచేసి టీడీపీలోకి చేరారు. తుని పార్టీ కార్యాలయంలో య నమల కృష్ణుడు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో తుని పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు తోలం ప్రసాద్, ధారావీరబాబు, దంతుటూరి శ్రీనివాసరాజు, రాంబాబు రాజు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

పారదర్శకంగా ఓటరు దరఖాస్తుల పరిష్కారం

● స్పష్టం చేసిన ఈఆర్వో జె.వెంకటరావు
● రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ వెంకటరావు

కార్పొరేషన్(కాకినాడ), ఫిబ్రవరి 27: ఎన్నికల కమిషన్ ఆదేశాలకు అను గుణంగా రానున్న ఎన్నికలను సజావుగా నిర్వహించడంలో రాజకీయపార్టీల ప్రతినిధులు తమవంతు తోడ్పాటు అందించాలని కాకినాడ సిటీ నియోజకవర్గ ఈఆర్వో, నగరపాలక సంస్థ కమిషనర్ జె.వెంకటరావు కోరారు. కార్పొరేషన్ కార్యాలయంలో మంగళవారం రాజకీయపార్టీల ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఓటర్ల తుది జాబితా ప్రచురణ అనంత రం తాజాగా ఫారం 6,7,8 ద్వారా వచ్చిన దరఖాస్తుల ప్రగతిని వివరించారు. ఇప్పటివరకు 10482 దరఖాస్తులు రాగా 1005 తిరస్కరించామని, 6127 దరఖాస్తులను ఆమోదించామన్నారు. ఇంకా 3330 దరఖాస్తులు పరిష్కరించాల్సి ఉందన్నారు. వీటిని కూడా నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధుల సందేహాలను ఈఆర్వో నివృత్తి చేశారు. ఓటర్ల జాబితాపై పత్రికల్లో వచ్చిన కథనాలను కూడా పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. నామినేషన్ల తేదీకి పదిరోజుల ముందు వరకు కొత్త ఓట్ల కోసం దరఖాస్తులు స్వీకరిస్తామని స్పష్టం చేశారు. ఓట్ల తొలగింపు దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి జిల్లా ఎన్నికల అధికారి ద్వారా ఎన్నికల కమిషన్ ఆదేశాల అనంతరమే తొలగిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో రాజకీయ ప్రతినిధులు రావూరి వెంకటేశ్వరరావు(వైసీపీ), తుమ్మల రమేష్(టీడీపీ), అప్పారావు(బీస్పీ), ఏఈఆర్వోలు దొర, సీతాపతిరావు, మురళీకృష్ణ, గుంటూరు శేఖర్, హరిదాసు, నాగశాస్త్రులు, జాన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులపై బీఎల్‌వోలకు శిక్షణ

రానున్న ఎన్నికల్లో బీఎల్‌వోల పాత్ర అత్యంత కీలకమని కాకినాడ సిటీ నియోజకవర్గ ఈఆర్‌వో నగరపాలక సంస్థ కమిషనర్ జె.వెంకటరావు అన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక స్మార్ట్ సిటీ కార్యాలయంలో ఎన్నికల విధులపై బీఎల్‌వోలు, సెక్టార్ అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికలకు ముందురోజు, ఎన్నికలు జరిగే రోజున పనిచేసే విధానం, ఈవీఎం, వీవీప్యాట్ నిర్వహణ, ఇతర అంశాలపై శిక్షకులు అవగాహన కల్పించారు. ఈఆర్‌వో మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో ఉండే సిబ్బంది సందేహాలను నివృత్తి చేసుకుని సంపూర్ణ అవగాహనతో ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఎన్నికలు సజావుగా జరిగేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఈఆర్‌వోలు దొర, సీతాపతిరావు, గుంటూరుశేఖర్, బివి మురళీకృష్ణ, హరిదాసు, నాగశాస్త్రులు, జాన్‌బాబు పాల్గొన్నారు.

ఎన్నికల విధులపై నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు : ఆర్డీవో

పెద్దాపురం, ఫిబ్రవరి 27: ఎన్నికల విధులపై నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు తప్పవని బీఎల్వోలను ఆర్డీవో జె.సీతారామారావు హెచ్చరించారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో బీఎల్వోలకు ఎన్నికల విధుల నిర్వహణపై బీఎల్వోల శిక్షణ కార్యక్రమంలో మంగళవారం ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల విధులను బాధ్యతాయుతంగా, నిష్పక్షపాతంగా పోలింగ్ జరిగేందుకు కృషి చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసు కోవాలన్నారు. అనంతరం ఎన్నికల విధుల, పోలింగ్ ప్రక్రియ తదితర విధానాలపై మాస్టర్ ట్రైనీలు కెనడీ, శ్రీనివాస్ అవగాహన కల్పించారు.

'ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి'

ప్రత్తిపాడు, ఫిబ్రవరి 27: ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలని నియోజకవర్గ ఎన్నికల ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి ఎ.శ్రీనివాసరావు చెప్పారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఎన్నికల సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీ నాయకుల ప్రతినిధులతో మంగళవారం వేర్వేరుగా సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రత్తిపాడు, ఏలేశ్వరం, శంఖవరం, రౌతులపూడి మండలాలతోపాటు ఏలేశ్వరం నగర పంచాయతీలను కలుపుకుని 31 గ్రూపులుగా విభజించినట్లు చెప్పారు. ఎన్నికలు సజావుగా పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు ఎన్నికల సంఘం నిబంధనల మేరకు విధులు నిర్వహించాలన్నారు. అన్నిశాఖల సమన్వయంతో ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తునట్లు తెలిపారు.అనంతరం రాజకీయపార్టీల ప్రతినిధుల సమావేశంలో కూ డా పలు అంశాలు ఎలక్టోరల్ అధికారి వివరించారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు కొండపల్లి శ్రీను, మానుకొండ లచ్చబాబు, యూటీ ఎఫ్ నాయకుడు చుక్కల గణేష్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఏజెంట్ల సంక్షేమానికి అంకితభావంతో కృషి

పిఠాపురం, ఫిబ్రవరి 27: జీవితబీమా సంస్థ ఏజెంట్ల సంక్షేమానికి అంకితభావంతో కృషిచేస్తామ ని ఎల్ఐసీ ఏజెంట్ల అసోసియేషన్ డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రావుల మాధవరావు, మాలే నాగబాబు, కోశాధికారి పిండి రెడ్డెమ్మలు తెలిపారు. పిఠాపురం పట్టణంలోని బైపాస్‌రోడ్డులో మంగళవారం జరిగిన పిఠాపురం బ్రాంచ్ ఎల్ఐసీ ఏజెంట్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గ ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షుడిగా లోకారెడ్డి రామకృష్ణ, కార్యదర్శిగా కేవీవీ సత్యనారాయణ, కోశాధికారిగా కొత్త రాంబాబులు ఎన్నికయ్యారు. సమావేశంలో పిఠాపురం బ్రాంచి మేనేజరు రాము చౌహాన్, ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు కర్రి ఏడుకొండలు, వివిధ అసోసియేషన్ల అధ్యక్షులు నగేష్‌బాబు, సుబ్రహ్మణ్యం, వంగా త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

అపర్ణాదేవి ఆలయంలో విశేషపూజలు



గొల్లప్రోలురూరల్, ఫిబ్రవరి 27: గొల్లప్రోలు మండలం తాటిపర్తిలో ఉన్న అపర్ణా సమేత నాగేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం విశేష పూజలు జరిగాయి. మాఘమాసం, మంగళవారాన్ని పురస్కరించుకుని అపర్ణాదేవిని పుష్పాలతో అలంకరించారు. సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు ఆకొండి ప్రభాకరశాస్త్రి పూజాది కార్యక్రమాలు నిర్వహించగా, కమిటీ సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

ఘనంగా అన్నదానం

గండేపల్లి, ఫిబ్రవరి 27: మండలంలో మల్లేపల్లి జాతీయరహదారి పక్కన ఉన్న అభయాంజనేయస్వామి ఆలయంవద్ద గ్రామానికి చెందిన భక్తులు వల్లభశెట్టి బాబ్జి దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ముందు గా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకుని అన్నదానం స్వీకరించారు.

ప్రమాదపుటంచుల్లో విద్యార్థుల ప్రయాణం

● ఆటోలో సామర్థ్యానికి మించి పాఠశాలకు విద్యార్థుల తరలింపు
● పట్టించుకోని రవాణా అధికారులు


ఆటోలో వెనకాల బ్యాగ్‌లపై కూర్చుని వెళుతున్న విద్యార్థులు

గండేపల్లి, ఫిబ్రవరి27: జాతీయ రహదారిపై ఎన్ని ప్రమాదాలు జరిగినా ఇటు రవాణాశాఖాధికారుల్లో ఎటువంటి చర్యలు ఉండటం లేదు. స్కూల్ విద్యార్థులను ఆటోల్లో సామర్థ్యానికి మించి బ్యాగ్‌లపై కూర్చుని ఆటోల్లో ప్రమాదకరంగా పాఠశాలలకు వెళుతున్నారు. ఆటోలో వెనుక డోర్ తెగిపడిన వారికి ప్రమాదం తప్పదు. దాంతోపాటుగా చిన్నారులు కావడంతో ఆటోలో ఎలా కూర్చోవాలో తెలియని వయస్సు వారిది. ఆటోలో ఎక్కువ మంది విద్యార్థులు ఉంటే ఎక్కువ డబ్బులు వస్తాయని ఆటోలో కిక్కిరిసి ఎక్కించుకుంటున్నారు. విద్యార్థులను వెనుక కూర్చోబెట్టి వారి పట్టుకోవడానికి ఎలాంటి ఆధారం లేకుండా ఆటోల్లో తరలిస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో వేలు ఖర్చుపెట్టి విద్యాబోధన చెప్పిస్తున్నారే తప్ప తల్లిదండ్రులు వారి భద్రతను గాలికి వదిలేస్తున్నారు. ఒక్క ప్రక్క జాతీయ రహదారిపై ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటీవల వైజాగ్‌లో విద్యార్థులు వెళుతున్న ఆటోను లారీ ఢీని గాయాలు పాలైన సంఘటనలు ఉన్నాయి. అయినప్పటికీ విద్యార్థులను పరిమితికి మించి ఎక్కించుకుని పాఠశాలలకు తరలిస్తున్నారు. దీనిపై రవాణా శాఖాధికారులు చర్యలు తీసుకోవడంలేదని పలువురు విమర్శిస్తున్నారు. ప్రమాదాలు జరిగితే ఎవరు బాధ్యులని వారు అంటున్నారు. ప్రమాదాలు జరిగే సమయంలో అధికారులు హడాహుడి చేస్తున్నారే తప్ప జరగకముందు తీసుకోవాల్సిన చర్యలు గాలికి వదిలేస్తున్నారని పలువురు అంటున్నారు. ఇప్పటికైనా రవాణా శాఖాధికారులు స్పందించి విద్యార్థులను పరిమితికి మించి తరలిస్తున్న ఆటోలపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

1న ఛలో కలెక్టరేట్ విజయవంతం చేయాలి

పిఠాపురం, ఫిబ్రవరి 27: సమస్యల పరిష్కారం కోసం మార్చి 1న నిర్వహించే ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రతినిధులు డి.సత్యనారాయణ, వీరబాబులు కోరారు. పిఠాపురం పట్టణంలోని ఆర్ఆర్‌పార్కు వద్ద మంగళవారం జరిగిన కార్యక్రమంలో చలో కలెక్టరేట్ పోస్టర్లను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమబోర్డు ద్వారా గతంలో అమలు చేసిన పథకాలను పునరుద్ధరించాలని, 2019 నుంచి పెండింగ్‌లో ఉన్న పరిహారాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇసుక, సిమ్మెంట్, ఐరన్, కలప ధరలు తగ్గేలా చర్యలు తీసుకోవాలన్నారు. సంక్షేమ బోర్డు నుంచి మళ్లించిన రూ.2,500కోట్లు నిధులను వెనక్కి ఇవ్వాలని, ప్ర మాదాల్లో మరణించిన కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని ప్రభు త్వం నీరుగార్చిందని విమర్శించారు. సమస్యల పరిష్కారం కోసం కాకినాడ కలెక్టరేట్ వద్ద జరగనున్న ఆందోళనలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు మోరుకుర్తి సూరిబాబు, డి.గోపాలకృష్ణ, నాగేశ్వరరావు, ఒమ్మి గోవిందు, కోన సత్తిబాబు, పెద్దింటి కృప, కె.చిన్న తదితరులు పాల్గొన్నారు.

ఏలూరు తరలివెళ్లిన బీజేపీ శ్రేణులు

సర్పవరం జంక్షన్, ఫిబ్రవరి 27 : బీజేపీ ఆధ్వర్యంలో ఏలూరులో మంగళవారం నిర్వహించే బూత్‌స్థాయి సమ్మేళనం సభకు కాకినాడ రూరల్,సిటీ అసెంబ్లీ నుంచి తరలి వెళుతున్న 50 వాహనాలను సర్పవరం జంక్షన్‌లో ఆపార్టీ నాయకులు ముత్తా నవీన్‌కృష్ణ, జిల్లా ఇన్‌చార్జి రావూరి సుధలు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలకు పార్టీ కేడర్‌ను సమాయత్తం చేసేందుకు మొదటి సభను నిర్వహిస్తున్నారన్నారు. ఈ సమ్మేళనంలో పాల్గొనేందుకు కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ విచ్చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రంబాల వెంకటేశ్వరరావు, కవికొండల భీమశేఖర్, విసూర్యనారాయణరాజు, నందూరి సత్తిబాబు, గౌతు చిన్న, పుట్టా గాంధీ, వనం నాగబాబు, సుధాకర్‌మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఏలేశ్వరం: మండలం నుంచి ఏలూ రులో జరిగే బీజేపీ బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశానికి బీజేపీ శ్రేణులు తరలివెళ్లారు. సోమవారం జిల్లా కార్యదర్శి కొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ ఏలూరులో కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ బహిరంగ సభకు మండలం నుంచి సుమారు 300 మంది బీజేపీ కార్యకర్తలు తరలివెళుతున్నామన్నారు. కూరాకుల రాజా, మలిరెడ్డి ప్రసాద్, గట్టెం వెంకటరమణ, ఆర్. కృష్ణారావు, రెడ్డి లోవరా జు, జి.గణేష్ పాల్గొన్నారు.

ఏలేరులో ఇసుక తవ్వకాలు నిలిపివేయాలి

ఏలేశ్వరం, ఫిబవరి 27: ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలో ప్రాజెక్ట్ దిగువ ప్రాంతంలో ఏలేరులో ఇసుక తవ్వకాలు నిలిపివేయాలని జైబీమ్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. జగనన్నకాలనీ రోడ్డుని బాటగా చేసుకొని ఎక్స్‌కవేటర్‌తో ట్రాక్టర్‌ల ద్వారా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని మండ ల తహశీల్దార్ రంగారావుకి, నగర పంచాయతీ కమిషర్‌శివప్రసాద్, సబ్ ఇన్‌స్పెక్టర్ జి.సతీష్‌లకు ఇసుక అక్రమకారులపై తగిన చర్యలు తీసుకోవాలని జైబీమ్ పార్టీ ఉపాధ్యక్షుడు దాడిశెట్టి వీరబాబుతో స్థానికులు వినతి పత్రం అందజేశారు. తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తూ దీనివలన ఏలేశ్వరం అప్ప న్నపాలెం జగ్గంపేట మండలం మామిడాడ గ్రామాల మధ్య నిర్మించిన వంతెన కూలిపోయి ప్రమాదభరితంగా తయారైందన్నారు. ఎం.అర్జునరావు, కె.నాగమణి, వీర్రాజు, ఎం.లక్ష్మీ, ఏ.దుర్గ పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాల కోసం లబ్ధిదారుల దీక్ష

తాళ్లరేవు, ఫిబ్రవరి 27: చొల్లంగి సర్వేనెం.47/3, 4.24 సెంట్లు భూమిలో చొల్లంగివాసులకే ఇళ్లపట్టాలు ఇవ్వాలని పలువురు మహిళలు మంగళవారం దీక్ష చేపట్టారు. లబ్ధిదారాలు అల్లం లక్ష్మి మాట్లాడుతూ 28రోజులుగా మహిళలు నిరసనదీక్షలు చేస్తున్న వైసీపీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. మానూరి కుమారి, బొమ్మిడి లోవకుమారి, బొబ్బర వరలక్ష్మి, బూరుల చక్రం, సేకా సత్యవతి, బుంగా ప్రశాంతి, బొడ్డు సంధ్య, విస్సాకుల రాణి, బొమ్మిడి రాణి, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

మొక్కులు తీర్చుకున్న ఎమ్మెల్యే చినరాజప్ప


మద్ది ఆంజనేయ స్వామి ఆలయంలో వేదాశీర్వచనం పొందుతున్న ఎమ్మెల్యే దంపతులు

సామర్లకోట, ఫిబ్రవరి 27: పెద్దాపురం నియోజకవర్గం నుంచి తిరిగి మూడో దఫా టీడీపీ తరపున పోటీచేసేందుకు ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ఖరారు కావడంతో చినరాజప్ప అనూరాధ దంపతులు మంగళవారం పలు ఆలయాలు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా తెల్లవారుజామున షిర్డీ సాయిబాబా ఆలయానికి చేరుకుని సాయిబాబును దర్శించి ప్రత్యేకపూజలు నిర్వహించి పండితుల వేదాశీర్వచనం పొందారు. అక్కడి నుంచి విమానంలో గన్నవరం విమానాశ్రయం చేరుకున్నారు. అక్కడి నుంచి రోడ్డు మార్గాన ద్వారకాతిరుమల చేరుకుని వెంకటేశ్వరస్వామిని దర్శించారు. అనంతరం జంగారెడ్డిగూడెంలోని గుర్వాయిగూడెం మద్దిఆంజనే యస్వామి ఆలయానికి చేరుకుని ఆంజనేయస్వామికి ఎమ్మెల్యే చినరాజప్ప,అనూరాధ దంపతులు పూజలు చేశారు.

ఆటో, 60 లీటర్ల సారా స్వాధీనం

ప్రత్తిపాడు, ఫిబ్రవరి 27: కాకినాడజిల్లా అడిషనల్ ఎస్పీ కె.లక్ష్మి ఆదేశాల మేరకు మంగళవారం ప్రత్తిపాడు సెబ్ అధికారుల బృందం శంఖవరం మండలం గౌరంపేటలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఆటోలో తరలిస్తున్న 60లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని ఆటోను సీజ్ చేశారు. అనంత రం కిర్లంపూడి, ప్రత్తిపాడు మండలాల్లో నాటుసారా కేసులో పరారీలో ఉన్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్‌చేసినట్లు సెబ్ సీఐ ఎల్. చిరంజీవి తెలిపారు. ఈ దాడుల్లో స్థానిక సెబ్ ఎస్ఐ ఎం.ఆశాలత, హెచ్‌సీలు వెంకన్నదొర, కృష్ణార్జున, సిబ్బంది పాల్గొన్నారు.

సినిమా గైడ్

కాకినాడ

ఆనంద్ సినిమాస్ 4 స్క్రీన్స్: సుందరంమాస్టర్, భ్రమయుగం, ముఖ్య గమనిక, మస్త్ షేడ్స్ ఉన్నాయిరా, అంబాజీపేట మ్యారేజిబ్యాండు, రాజధాని ఫైల్స్, గుంటూరు కారం

దేవి మల్టీప్లెక్స్ 4 స్క్రీన్స్: సుందరంమాస్టర్, భ్రమయుగం, రాజధాని ఫైల్స్, క్రిల్, ఊరుపేరు భైరవకోన, మస్త్ షేడ్స్ ఉన్నాయిరా

తిరుమల: సూర్యుసన్‌ఆఫ్‌కృష్ణన్, అంబాజీపేట మ్యారేజిబ్యాండు

లక్ష్మి	:	ఒక్కడు
సీ అండ్‌సీ1	:	సిద్ధార్థరాయ్
సీ అండ్‌సీ2	:	హనుమాన్
శ్రీప్రియ	:	ఊరు పేరు భైరవకోన
పద్మప్రియ	:	సుందరంమాస్టర్
సత్యగౌరి	:	ఊరు పేరు భైరవకోన
సూర్య 1	:	సిద్ధార్థరాయ్
సూర్య 2	:	ఊరు పేరు భైరవకోన

యువతకు శిక్షణలో ఒడిగోస్‌కు ఎక్స్‌లెన్స్ అవార్డు

సర్పవరం జంక్షన్, ఫిబ్రవరి 27: నిరుద్యోగ యువతకు నాణ్యమైన శిక్షణ అందిస్తున్న ఏపీఎస్‌కి చెందిన ఒడిగోస్‌కు హైదరాబాద్ ఎక్స్‌లెన్స్ అవార్డు లభించింది. స్థానిక ఒడిగోస్ కార్యాలయంలో నిర్వహించిన అభినందన సమావేశంలో సంస్థ సీఈవో వార వినోద్‌ను సీవైఎఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ మూర్తిరాజు, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ జంగా గగారిన్‌లు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐటీ తదితర రంగాల్లో నిరుపేద యువతకు నాణ్యమైన శిక్షణ అందించడం అభినందనీయమన్నారు. ఉత్తమ ఐటీ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ సాఫ్ట్‌వేర్ అండ్ వెబ్ డిజైన్ కేటగిరీలో హైదరాబాద్ ఎక్స్‌లెన్స్ అవార్డు అందుకున్నట్లు సంస్థ సీఈవో వార వినోద్ తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ పీవీవీ సత్యనారాయణ, ధర్మారావు, బాలాజీ,జామవా పాల్గొన్నారు.

టెక్నికల్ ఫెస్ట్‌లో ఆదిత్య విద్యార్థుల ప్రతిభ

గండేపల్లి, ఫిబ్రవరి 27: సూరంపాలెం ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ విభాగం విద్యార్థులు ఈనెల 24, 25 తేదీ ల్లో గుంటూరు చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఆధ్వర్యంలో ఉడ్గోష్ 2కె 24 పేరిట నిర్వహించిన టెక్ ఫెస్ట్‌లో టెక్నికల్‌క్విజ్, వెస్టర్న్ డ్యాన్స్ పోటీలలో డి.రోహిణి ప్రియ, ఆర్.విజయదుర్గ, టి.తేజశ్రీ, ఎం.శశి ప్రియాంకలు పాల్గొని విశేష ప్రతిభ కనబరిచి ద్వితీయస్థానంలో నిలిచి ఒక్కొక్కరు రూ.700తో పాటు బహుమతులను గెలుచుకున్నట్లు విభాగ అధిపతి డాక్టర్ ఎం.వెంకటరాజేష్ తెలిపారు. విజేతలకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి, అకడమిక్ డీన్ డాక్టర్ ఎస్.రమాశ్రీ, ఉపాధ్యా య సిబ్బంది అభినందనలు తెలిపారు.

ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం సీట్లకు దరఖాస్తులు

కోటనందూరు, ఫిబ్రవరి 27: విద్యాహక్కుచట్టం ప్రకారం పేదవిద్యార్థులకు ప్రైవేటు పాఠశాల్లో 25శాతం సీట్లు ఉచితంగా కేటాయించేందుకు 2024- 2025 విద్యాసంవత్సరానికి సంబంధించిన షెడ్యూల్ విడుదల చేసినట్లు ఎంఈవో అడిగర్ల శ్రీనివాస్ తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల్లో 1వ తరగతిలో ప్రవేశాలకు కేటాయించిందన్నారు. ఐబీ, ఐసీఎస్ఈ, సీబీఎస్సీ స్టేట్‌సిలబస్‌కు ఈనెల 6నుంచి రిజిష్ట్రేషన్ ప్రక్రియ జరుగుతుందన్నారు. హెచ్ఐవీ వికలాంగులకు 5శాతం, ఎస్సీ 10శాతం, ఎస్‌టీ4శాతం, బీసీ, మైనారిటీ, ఓసీలకు సంబంధించి సంవత్సరానికి ఆదాయం 1.20 లక్షలు, అర్బన్‌కు 1.40 లక్షలు అర్హత కల్గి ఉండాలన్నారు. రిజిష్ట్రేషన్ ప్రక్రియ మార్చి6నుంచి మార్చి25 షెడ్యూల్‌ను సవరించినట్లు అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కాంగ్రెస్ టిక్కెట్ కోసం ధర్నాలకోట దరఖాస్తు

ప్రత్తిపాడు, ఫిబ్రవరి 27: ప్రత్తిపాడు నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ టిక్కెట్ కోసం మంగళవారం స్థానిక పీసీసీ సభ్యుడు ధర్నాల కోట శ్రీను దరఖాస్తు చేశారు. విజయవాడ ఆంధ్రరత్న కార్యాలయంలో తన దరఖాస్తును అందజేశారు. ఈ సందర్భంగా ధర్నాలకోట మాట్లాడుతూ కేంద్ర మాజీ మంత్రి పళ్లంరాజు, కాంగ్రెస్ కాకినాడ పార్లమెంట్ ఇన్‌చార్జ్ మళ్లంపూడి శ్రీరామచంద్రమూర్తుల ఆశీస్సులతో కాంగ్రెస్‌ఎమ్మెల్యే టిక్కెట్‌కు దరఖాస్తు చేసినట్లు తెలిపారు.

కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి

జగ్గంపేట, ఫిబ్రవరి27: కాకినాడ ఎంపీగా ఎంఎం పల్లంరాజు, జగ్గంపేట ఎమ్మెల్యే మరోతి శివగణేష్‌ను రాబోయే ఎన్నికల్లో గెలిపించాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. కాంగ్రెస్‌పార్టీ నేతలు తిరుమలాయపాలెం, రంపయర్రంపాలెం, వీరలంకలపల్ల, పెంటపల్లి, బావాజీపేట, గుమ్మళ్లదొడ్డి, అచ్యుతాపురం గ్రామాల్లో ఇంటింటికి మంగళవారం ప్రచారం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కరపత్రాలు పంపిణీ చేశారు.

రైతులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

పెద్దాపురం, ఫిబ్రవరి 27: రైతులు శాస్త్ర సాంకేతి కతను పెంపొందించుకోవాలని ఏడీఆర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఏరువాక కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మంగళవారం మాట్లాడారు. రైతుల సాంకేతికంగా అభివృద్ధి చెందాలన్నారు. అధిక దిగుబడులు సాధించాలంటే మేలైన సాగు పద్ధతులను పాటించడంతోపాటు సమగ్ర సస్యరక్షణ చర్యలను పాటించాలన్నారు. ఏరువాక కేంద్రం కోఆర్డీనేటర్ డాక్టర్ చల్లా వెంకటనరసింహారావు మాట్లాడుతూ పంటల స్థితిగతులు, చీడపీడల క్షేత్ర ప్రదర్శనలు తదితర విషయాలపై వివరించారు. ఈకార్యక్రమంలో శాస్త్రవేత్తలు మునిరత్నం, సీతారామశర్మ, సుదీర్, ఆత్మాపీడీ జోతిర్మయి, వ్యవసాయాధికారులు ముకుందరావు, హరి పాల్గొన్నారు.

నేడు నియోజకవర్గస్థాయి సైన్స్ ఫెయిర్

పిఠాపురం, ఫిబ్రవరి 27: పట్టణంలోని ఎస్ఆర్ ఫంక్షన్ హాలులో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం పిఠాపురం నియోజకవర్గ స్థాయి సైన్స్‌ఫెయిర్ నిర్వహిస్తున్నట్లు సామాజిక కార్యకర్త మురాలశెట్టి సునీల్ కుమార్ తెలిపారు. నియోజకవర్గంలోని 30కిపైగా ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొని తమ ఎగ్జిబిట్స్ ప్రదర్శిస్తారని చెప్పారు. ఈ విజ్ఞాన ప్రదర్శనలో విజేతలకు ల్యాప్‌టాప్, ట్యాబ్, అలెక్సా డివైస్‌లను బహుమతులు అందించనున్నామని తెలిపారు.

నేడు పిఠాపురం మునిసిపల్ కౌన్సిల్ సమావేశం

పిఠాపురం, ఫిబ్రవరి 27: పిఠాపురం మునిసిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం బుధవారం జరుగుతుందని కమిషనర్ కనకారావు తెలిపారు. చైర్‌పర్సన్ గండేపల్లి సూర్యావతి అధ్యక్షతన పురపాలక సంఘ కార్యాలయంలోని మునిసిపల్ కౌన్సిల్‌హాలులో జరిగే ఈ సమావేశంలో అజెండాలోని అంశాలతోపాటు సభ్యులు ప్రస్తావించే అంశాలపై చర్చ జరుగుతుందన్నారు. కౌన్సిల్ సభ్యులు, అధికారులు ఈ సమావేశానికి హాజరుకావాలని కోరారు.

నేడు సామర్లకోట కౌన్సిల్ సమావేశం

సామర్లకోట, ఫిబ్రవరి 27: సామర్లకోట మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం ఈనెల 28న బుధవారం ఉదయం 11గంటలకు మున్సిపల్ చైర్‌పర్సన్ జీ.అరుణ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ జె.రామారావు తెలిపారు. పట్టణ అభివృద్ధికి చెందిన పలు అంశాలు ఆజెండాలో పొందుపరిచిన సభ్యులందరూ సమావేశానికి హాజరుకావాలని కమిషనర్ రామారావు కోరారు.

రేపు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

పెద్దాపురం, ఫిబ్రవరి 27: మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ఈనెల 29న నిర్వహించనున్నట్లు కమిషనర్ కేవీ పద్మావతి తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బొడ్డు తులసీ మంగతాయారు అధ్యక్షతన ఈసమావేశం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు.

రౌతులపూడిలో రక్తదాన శిబిరం

రౌతులపూడి, ఫిబ్రవరి 27: రౌతులపూడి గ్రా మంలో హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంఘం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబి రంలో 60మంది రక్తదానం చేశారు. మదర్ రక్త బ్యాంక్ ప్రతినిధులు పాల్గొన్నారు.

కుయ్యేరులో ఓటు హక్కుపై అవగాహన

కాజులూరు, ఫిబ్రవరి 27: కాజులూరు మండలం కుయ్యేరు జడ్పీ హైస్కూలులో ఓటర్లకు విద్యాశాఖాధికారులు ఓటు ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్థానిక హెచ్ఎం డీడీ ప్రసన్నకుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కాజులూరు ఎంఈవో1 వివేకానంద, ఎంఈవో2 జాన్, ఏఎంవో సుబ్బారావు పాల్గొని ఓటు ప్రాముఖ్యతను వివరించారు. ఎఫ్ఏ పద్మావతి, సీఆర్పీలు, రెవిన్యూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.